వారణాసి ఉమా శ్రీ రామకృష్ణ అఫ్ అమరావతి . కధలు -కధనాలు



Writers contact- 9908482191

15.ఎవడి కోసం ఎవడు **?** 4-11-25

మా దుర్గా రావు తన బండి మీదనుండి రోడ్డును గుద్దాడు అని హాస్పిటల్ లో పడ్డడాడు అని నివేదిక అందింది .దుర్గా రావు అంటే మనము పలకరించినంత మాత్రాన పలికే మనిషి కాదు .తైలం పడాలిసిందే .అందుకని నేను అతన్ని విజిట్ చేసి " దుర్గా రావూ రోడ్డుమీద ఎందుకు గుద్దుకున్నావో చెప్పు .నిజం చెప్పాలి . నిజమే చెప్పావని నాకు నమ్మకం కలిగితే నాకు తెలిసిన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నీకు ఫది వేలు ఇప్పిస్తాను " అన్నాను .
" నాది టీవీఎస్ 50 కదా ? నన్ను దాటుకొని ఎవ్వడో బర్రున ముందుకు పోయాడు . ప్రపంచ ప్రఖ్యాతి చెందిన టీవీఎస్ 50 నే ఓడించేటంతటి మొనగాడు అయ్యావా ? అని వాడి మీద నాకు ప్రిస్టేజ కొచ్చాను వచ్చింది . ఆ ప్రిస్టేజ్ కొద్దీ బండి స్పీడ్ పెంచి చివరికి రోడ్డును గుద్దేను. "

" ఇసిట్రం గాఉంది . తన తయారీ బండి గురించి ఆ టీవీఎస్ 50 వాడే ఏదన్న ప్రిస్టేజ్ ఫీలింగ్ అవ్వాలి గానీ వాడి ప్రిస్టేజ్ కోసం నువ్వు ప్రిస్టేజ్ పడటం ఎద్ధి ? ఈ ఎవడి కోసమో ఎవడో పడటం ఏందీ ?
తనతో పాటు రోడ్డు మీద వున్నా వాడు లేదా వున్నది తన స్పీడు పీడించి తనను ను ఓడించి వెళ్లి పోయిందని అనవసరం ప్రిస్టేజ్ ఫీల్ అయి రోడ్డును గుద్దేవారు కోకొల్లలు . ఈ ఎవడి కోసమో ఎవడో పడటం ఏందీ ?

ఏ టూ జెడ్ లో చివర జెడ్ గాడు వున్నాడు . వీడు పై ని చూసి " వాడి వుద్యోగం కన్నా నా వుద్యోగం ఏమి తక్కువ ? అని ఫీల్ ఐ "ఈ యం ఐ" లో అన్నీ కొని చివరికి చిక్కుల్లో పడతాడు .ఇహ పై గాడువచ్చి ఎక్స గాడితో పోల్చుకొని ప్రిస్టేజ్ ఫీల్ అయి అన్నీ కూడా ఈ యం ఐ లో కొని చివరికి చిక్కుల్లో పడతాడు. ఎవడి ప్రాపర్టినో చూసి ఎవడో ప్రిస్టేజ్ను ఫీల్ అవటం ఏమిటి ?ఈ ఎవడి కోసమో ఎవడో చిక్కుల్లో పడటం ఏందీ ?
ఇహ పెళ్లి లు ఫంక్షన్స్ లో చేసే ఖర్చుల గురించి -- తన పిల్లల్ని ఎవరి పిల్లలతోనో పోల్చుకొని వీడు కోట్లు వేస్తుగా ఖర్చు పెట్టటం ఏమిటి ? ప్రిస్టేజ్ తెచ్చుకొని దానికి కనకాభి షేకాలు చేయటం ఏమిటి ? ఎవడ్నో చూసి వీడెవడో ఈ ఖర్చులు చేయటం ఏందీ ?

అమ్మ గారు చీర్ల షాపింగ్ కి వెళ్ళింది ." మీ లాంటి హైక్లాస్ ఆఫీసర్ లేడీస్ కట్టే చీరలండి ..

అని ఆ లెస్ ఎడ్యుకేటెడ్ సేల్స్ మెన్ అంటాం ఏమిటి ? ఈమె ఆరువందల చీరె కు ఆరువేలు ఇచ్చి ఆ కొనుక్కు రావటం ఏమిటి ? ఈ ప్రెస్టేజ్ కోసం అని -- ఎవడి బుట్టలోనో ఎవరో పడటం ఏమిటి ?

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ యొక్క స్వంత కధ .

—---

కధాకదలి అనే గ్రూప్ లో పై పోస్టుపై వచ్చిన కామెంట్

ఇది "నా స్వంత రచన " అని పోస్టు పైభాగంలో రాయగలరు దయచేసి.

చివర్లో వారణాసి ఉమా శ్రీ రామకృష్ణ యొక్క స్వంత కధ అని రాసారు, వారు మీకే మౌతారండి? ఈ పోస్ట్ డిక్లైన్ చేద్దామనుకుని రాసినవారికి మీకు ఎదో దగ్గర బంధుత్వం అనిపించి అనుమతించాను మిమ్మల్ని అడిగి నా సంశయం తీర్చుకుందామని. మొన్న చివర్లో ఇలాగే ఉంటే తిరస్కరించాను కూడా.

ఏ పోస్టు అయినా "ఇది నా స్వంత / స్వీయ రచన" అని లేకపోతే అనుమతించబడదు అండి.

దాని పై నకామెంట్

1- umaa అనే ఆమె దివంగతు రాలైన నా భార్య . డిక్లైన్ చేయటం మీ ఇష్టము . నేను ఎవరి నియమ నిభందన లకూ లొంగను .పాటించను . కేవలం క్వాలిటీనీ బట్టి మాత్రమే నా పోస్టులు ఆమోదింప బడాలని కోరుకుంటాను . ధన్య వాదాలు

2– ఎన్నో రకాలుగా జరిగే వీలున్న వాటిని కొన్నే రకాలుగా జరగాలనే దృక్పధం నుంచి బయట పడరా **?** ఇది దేనికి మంచిదో **?**

Thier reply -ఎందుకు ఈ నిబంధన పెట్టామో కొద్దిగా ఆలోచించండి. ఒక లైన్ రాయండి అంటే దృక్పధాల గురించి మాట్లాడుతున్నారు. మీరు ఆ ఒక్క లైన్ రాస్తే వచ్చిన ఇబ్బంది ఏమిటో **?** వేరే వాళ్ళు కష్టపడి, మధనపడి రాసినవి కాపీ చేసి పేరు తీసేసి తాము రాసినట్టుగా ఈ సమూహంలో అనుమతించమని పోస్టు చేసే వారికి కొదవలేదు. మీకు అంత ఇబ్బందిగా, కష్టంగా తోచితే పోస్ట్ చేయకండి. అడ్మిన్స్ కాళిగా కూర్చుని పనికిమాలిన నిబంధనలు విధించరు అని అర్ధం చేసుకోండి.

My reply- సరే ను . ఇందులో పోస్టు పెట్టగా **-** మీరు ఆమోదించగా **-** నాకు వచ్చేదీ లేదు పోయేదీ లేదు . నేను నా ఇష్టం వదులుకోను . ఇంకా ఎన్నో గ్రూప్ లు వున్నవి

.—---

14. మన ప్రగతి లో **03-11-25**

ఒక హోటల్ లో టిఫిన్ కోసం వెళ్ళాను .అప్పటికే అక్కడ ఐదారుగురు స్కూల్ పిల్లలు కూచొని వున్నారు . వాళ్ళ అమ్మానాన్నలు వీళ్లకు టిఫిన్లు పెట్టించి , ఇటునుండి ఇటే స్కూల్ బస్సు

ఎక్కండి అని చెప్పి , పిల్లల భద్రతా కోసం వారిని హోటల్ లో కూచో పెట్టి వెళ్లారని ఆ సందర్భాన్ని పట్టి నాకు తోచింది .

నేను చెప్పిన ఉల్లి పెసరట్టు కాలటానికి , ప్రియారిటీ లో అది నా చేతికి రావటానికి -పావు గంట పైగా పట్టేటట్లు ఉందని నేను రిలాక్స్డ్ గా కూచున్నాను . ఉన్న పిల్ల లో ఒకబ్బాయి ఇందాకటి నుండీ నన్నే గమనిస్తూ వున్నాడు . నేను కూచో గానే అతడు నా దగ్గరికి వచ్చి " అంకులూ టచ్ ఫోను ఉందా ?" అని ఆడి గాడు. పిల్లలు ఇంటి దెగ్గర ఏవో నోటుబుక్ మర్చి పోయి వచ్చి , ఆది తెచ్చి ఇవ్వండి అని తల్లి తండ్రులను అడగటం కోసం అని అంకుల్స్ ని ఫోన్ అడుగుతారని నాకు తెలుసు . అందువల్ల ఫోను లాక్ ఓపెన్ చేసి ఇచ్చాను .

వెంటనే ఉన్న పిల్లలందరూ ఆ ఫోను చూటూ చేరి యు ట్యూబ్ ఆన్ చేసి ఎదో వీడియో చూడటం మొదలెట్టారు . నా ఫోను నాకు ఇవ్వండి అని నేను అడిగితె వాళ్ళు డిస్టర్బ్ ఐ , ఇదిగో
అంకులే మీ కు గాక వుంది బోడి ఫోను" అంటూ దానిని నా మీదకు విసిరి కొడతారేమో అని నాకు డౌట్ వచ్చింది . నేను రిలాక్స్డ్ గా వుండటము , నా అట్టు రావటానికి ఇంకా టైం వుండటము ను అంచనా వేసి, నన్ను ఫోను అడిగినందుకు , ఆ తెలివికి , వారిని మెచ్చవాలెగదా ? అనిపించి నేను అట్లా కూల్ గా ఊరుకున్నాను .

ఇంతలో స్కూల్ బస్ వచ్చింది . పిల్లలు నా ఫోను నాకిచ్చి థాంక్స్ అంకుల్ చెప్పి వెళ్లి బస్సెక్కారు .అందరు పెద్దరాయుళ్ల లాగా సాంప్రదాయ బద్దంగా ఆలోచించి ఈ పిల్ల తరాన్ని మనసులోనే తిడుదామా? అని ముందడుగు వేయబోయాను .ఆది నెగిటివ్ పని అలా ఎందుకు చేయటం ? పాజిటివ్ గా ఆలోచించుదాము అనుకున్నాను .

అప్పుడు నేను
" క్షణ కాలం కూడా వృధా పోరాదన్న వారి ఆలోచనను , టెక్నాలజీని వాడుకుని లైఫ్ ఎంజాయ్ చేయాలనే వారి తీరును మెచ్చుకున్నాను. ఎందుకంటే టెక్నాలజీని ని ఎంజాయ్ చేయటం మొదలెట్టాక - ఎక్కడో ఒకక్కడ ఎప్పుడో ఒకప్పుడు " ఇది ఇంకా ఇట్లా ఉండాల్సింది " అనే కోరిక కలుగుతుంది . "అట్లా లేదే" అని అసంతృప్తి రగులుతుంది .ఈ ఆసఅంతృప్తులె , నేటి పిల్ల తరంతో , టెక్నాలజీ లో మరిన్ని నూతన ఆవిష్కరణలు చేయిస్తుంది . " ఇది ఇంకా ఇట్లా ఉండాల్సింది "అట్లా లేదే" అని మనం పిల్లలుగా వున్నపుడు కోరుకున్న కోరికలే - ఇప్పుడు మనము చూస్తున్న ప్రగతికి మూలం . నేను చిన్న పిల్ల వాడిగా వున్నపుడు అరచేతికి కాటుక రాసి { అంజనం వేసి } దొంగను పట్టేది ఉండేది . అట్లా కాటుక రాసుకొని మా ఊరి శ్రీనివాసా మహల్ లో ఆడే ప్రతి సినిమా చూస్తే ఎట్లా ఉంటుందో అని ఆలోచించే వాడిని . నాలాగా ఇలాంటి కోరికే ఉండి దాన్ని సాధించ గలిగిన పలు మేధా సంపన్నులు సాధించిన ప్రగతి వల్ల నేనూ మీరు ఇప్పుడు అరచేతిలో సినిమా చూస్తున్నాము .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కథ

{ ఈ పోస్టును నా ప్రొఫైల్ లో పెట్టినపుడు 557 వ్యూస్ - 10 రియాక్షన్స్ వచ్చాయి }

13.ఆయన ఏమనుకునే వాడో **?** 02-11-25

అయన ఎవరు అంటే బుద్ధుడు . అయన గురించి నేనైతే ఇట్లా అనుకునే వాడిని ." మృత్యువు పట్ల రోసి లేదా దడిచి ఆయన మృత్యువు అనే వ్యవహారాన్ని తప్పించు కొనేందుకు ఎదో పరిష్కారం కనుగొనాలని ప్రయత్నించి - ఆ పని చేయలేక విఫలుడు ఐనాడని . విజేతలకు తప్ప విఫలురకు భారతీయులు విలువ ఇవ్వరు కాబట్టి అయన మతము భారత దేశములో నుండి నిష్క్రమించాడు అని .

మరి ఈయనను చైనా జపాన్ కొరియా టిబెట్ వంటి దేశాలలో ఎందుకు ఆదరించి అక్కున చేర్చుకున్నావా అని అలోచించి చూస్తే , "ఇప్పటికి కోట్లాది లక్షల మంది మరణించి వున్నారు . ఇంకా కోట్లాది కోట్లు మరణిస్తారు . ఇది భూమి నియమం .దీనికి మనిషి చేయగలిగింది ఏమీ లేదు - అట్లా పోవటమే " అని సరిపుచ్చుకుని - అక్కడనుండి ఒక మలుపు తిరిగి- " కానీ మనిషికి వేదన /భాదతో జత కూడిన మృత్యువు ఎందుకుండాలి ? అది మార్చలేమా ? ఒక పండు ముసలి
మరణించితేమనము వేదన చెందము . ఒకరు నిద్రలోనే స్వర్గస్తులైతే " అబ్బా ఎంత సునాయాస
మరణమొ అని సంతసిస్తాము కూడా. కానీ జబ్బుతో క్రుంగి కృశించి మంచాన పడి తీసుకునే వారిని చూసీ , యాక్సి డెంట్లలో మరణించే వారి గురించి , తన చిన్నపిల్లలను అట్లాగే ఉంచి ఆకస్మికంగా మరణించే వారి గురించి, మనము ఆవేదన చెందుతాము . గతించిన వారు మనకు ఏమీ కాక పోయినా కానీ ఆవేదన చెందుతాము . ఏమీ కానీ వారే మృతుల పట్ల ఇట్లా ఆవేదన చెందుతుంటే , స్వయంగా మృతుని యొక్క ఆత్మ బంధువులు లేదా వారి ఆత్మలు " అబ్బా ఇది టైం కాదె " అని ఆవేదన చెందవచ్చు . " నా చావేదో నాకు రాక ఈ మానసిక శారీరక వేదన ఏమిటని ?" మనిషి అనుకోవచ్చు.{ శారీరక వేదన అంటే జబ్బులు మానసిక వేదన అంటే తల్లీ తండ్రీ జీవించి ఉండగానే వారి సంతతి మరణించటం లాంటివి } . మృత్యువుతో జతకూడి వచ్చే ఇలాంటి ఆవేదన లను తప్పించటం ఎలాగా? అని అయన అలోచించి వున్నాడు . వేదన తొలగించుకునే మార్గాలు అన్వేషించాడు . దీనికారణంగా అయన ప్రపంచమంతటికి తెలిసిన మనిషి అయినాడు.

చెట్టు నుండి మామిడి పండు రాలి పడి తిరిగి మరలా మొలకిటినట్లు అంతా జరగాలని అయన అనుకున్నాడేమో .పండు రాలి పడక పోతే కొత్త మొక్క ఎట్లా మొదలవుతుంది ? అని అయన సర్ది చెప్పుకున్నాడేమో .
"కరే పాకు కొత్తి మీరా కు వాటి వాసనను జతచేసి యుగయుగాలకు "పాస్ ఆన్" చేసినట్లు - ఆ దేముడు - మృత్యు వును వేదనను కలగలిపి "పాస్ ఆన్" చేయవద్దని అయన కోరుకున్నాడు - ఇట్లాతనలాగే   ప్రజలు కూడా కోరగా కోరగా దేముడు తన పంథా మార్చుకొని - ఆదుకు ఒప్పుకుంటాడని అయన అనుకోని ఉంటాడు . అయన బోధన మృత్యువును తొలగించమని కాక అందులోని వేదనను తొలగించమని కోరటం ఐ వుంది కాబట్టి - ఇప్పటికీ అయన పాపులర్ గా వున్నాడు . ట్రెండ్ అవుతూ వున్నాడు .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కధనం .

12.పండగా - పరమార్ధం   26-10-25

నిన్న పండగ వచ్చిందని - ఎవరన్నా అతిధులు అభ్యాగతులు చివరికి అడుక్కునే వారైనా సరే వాకిట్లోకి వస్తారేమో నని బోలెడన్ని గారెలు స్వీట్లు చేసాము . కానీ మనము ఏదన్నా తినమని పట్టు పడతామో అనే భయం కొద్దీ పండుగనాడు మన ఇంటి ఛాయలకు ఎవరూ రాలేదు .

తినగా తినగా గారెలు చేదు అన్నట్లు .. కొన్ని గారెలు తిన్నాక ఇంకొన్ని గారెలు చేదు తగిలాయి. వేస్టేజి వచ్చింది ఏమి చేద్దా?మని మేము తలలు పట్టుకున్నాము .అవి కంటి ముందు పెట్టుకొని ఎంత సేపని పొగిలి పొగిలి విచారిస్తాము ? వాటిని ఓ క్యారీ బ్యాగ్ లో వేసి మూట కట్టి, మున్సి పాటలిటీ చెత్త కుప్పలో వేయండి అని మా కుటుంబసభ్యులలో నా తరువాతి పొజిషన్ లో వున్నా వారు ఆర్డర్ వేశారు.
"ఇప్పటి జనమంతా ఇంతే చేస్తున్నాబు. ఇంకేమీ చేయలేమా ? అప్పటి జనం ఏమిచేసేవారో ?
ఆ పాత విధానాన్ని కొత్తగా మొదలెడదాము "ఆయనే వూహా నాకొచ్చింది . నా ఆర్డర్ ఫైనల్కి వస్తుంది   కాబట్టి నేను ఇట్లా చేప్పాను ." మనకు పాలు పోసే గంగయ్యకు ఆ గారెలు ఇచ్చి అతని బఱ్ఱె తాగే కుడితిలో కలిపి దానికి తిన పెట్టమనండి . గాలికి పోయే పేలాల పిండి రామార్పణం అన్నట్లు , వృధాగా చెత్తకుప్పలో పడాల్సిన గార్లు బఱ్ఱె కడుపు నింపుతాయి . పండగ వచ్చింది అని అదికూడా ఆనందం ఫీల్ అవుతాదేమో ? ఆనందించి చిక్కని పాలు ఇచ్చి పంపుతుందేమో ?" అన్నాను .ఇది ఆ పండగ రోజుసాయంత్రానికే అమలు జరిగింది .

మర్నాడు ఉదయం మా కోడలు వచ్చి " బోలెడంత అన్నాలు, కూరలు, పులిహోరలు
పాయసాలు, మిగిగిలి పోయాయండీ . ఎంచేద్దామండీ ?" అని నన్ను సలహా సంప్రదింపులు
చేసింది .
" అన్నీ ఒకే కవరులో మూటకట్టి చెరువులో నో కాల్వలోనో నదిలోనో పడేద్దాము . జలచరాలు
తింటాయి. వాటికి కూడా "ఎప్పుడూ పిండాలూ పిండాకూళ్లేనా - పండగ భోజనాలు లేవా అని
తోచు
గావచ్చు. " అన్నాను

ఆమె ఇంట్లోకి వెళ్లి ఒక పాత బియ్యపు గోతం సగానికి , పండగ భోజనాల మిగులు నింపి తెచ్చి
నాకిచ్చింది . మాకు కృష్ణా నది పక్కనే వున్నది . బాగు మినహాగా పదార్థాలు నీటిలోకి వేసి
దణ్ణం పెట్టాను . ఈ మిగులుకు ఈ వృథాకు ఎవరి మీద అరుద్దామా అని ఆలోచన చేస్తుండగా -
మా తల్లి గారైన సావిత్రి నీటిలోని ప్రతి బింబము వాలే కనపడి " పండగనాడు కాబట్టి పిల్లలు
ఒక ముద్దా ఎక్కువ తింటారెమో? నని తల్లులు ఎక్కువగానే వండుతారు . వారు
అన్నపూర్ణలు .పిల్లల పెద్దల కడుపును కొలిచే అపచారం చేయరు .ఇది తెలియక మీ
మొగవాళ్లకు కోపాలొస్తాయి . ఇలా జరిగినపుడు - నేను మీ నాన్న తిట్లు తప్పించు
కోవటానికాని , పండుగ రోజు మిగిలినవన్నీ ఓ బిందెలో వేసుకొని - కృష్ణ లో మంచి నీరు కోసం
వెళ్లినట్లు వెళ్లి - కృష్ణ లోకి జారవిడిచి " కృష్ణార్పణం - ఈశ్వరార్పణం " చెప్పేదాన్ని
.జలచరాలలో కృష్ణుడు ఈశ్వరుడూ ఇద్దరూ కొలువై వుంటారు కదా అని . నువ్వు నా
బిడ్డవు కాబట్టి నేను చేసిన పని నే నువ్వూ చేస్తున్నావు . నా ఆత్మకు ప్రాణం పోస్తూ వున్నా
వనుకొని సంతోషించుతాను " అన్నది.

" ఇంట్లో ఏది మిగిలినా అది తెచ్చి కవర్ మైనస్ గా ఆ పదార్థాన్ని నీటిలో వేసి జలచరాలలో
కృష్ణుడిని ఈశ్వరుడిని చూద్దామని నేను సేపథ్ తీసుకున్నాను . ఇది ఇప్పటి వరకూ మూడు
సార్లు అమలు జరిపాను . అవిచ్ఛిన్నంగా సాగించే వీళ్లు కల్పించుకున్నాను .

మీరు మాత్రం అంతా తీసుకెళ్లి మున్సిపాలిటీ కుండీలో పారేసి , జలచరాల గురించి
మర్చిపోండి . నాకు పోటీ తగ్గుతుంది . నేనొసగిన బువ్వ తిన్న ఆ జలచరాలలోని ఎదో ఒక
చేప మీ భోజనం లో భాగమై నా ఋణం తీర్చుకుంటుందేమో ?ఎవరు చెప్పా గలరు??

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కథ

11.వారెందుకు బ్రతికుంటారు **?** లేదా
వాళ్లేందుకు దయ్యాలు అవుదురు **?** **25-10-25**

సర్వజన సిద్ధాంతము అని ఒకటుంది . -- విన్నవాళ్లకె తప్పు , చెప్పిన వారికి వర్తించని సిద్ధాంతన్నీ సర్వజన సిద్ధాంతము అంటారు . ఇందులో ఒకటి " భార్య చని పోయినాకా భర్త - ఒక్క సంవత్సరానికి మించి బ్రతకుడు కష్టం " అని .

ఈ సిద్ధాంతము అనుసారంగా మీరో నేనో ఇంకా చనిపోలేదేమా,? అని అబ్బుర పడేవారూ - ఆందోళన పడేవారు , నా భార్య ఇంకా బ్రతికే వుంది కాబట్టి నేను ఇంకా ఎంతో బ్రతికే వుంటాను అనే భరోసాతో సంచరించే వారూ - నాకు తగిలినట్లు మీకూ తగిలే వుంటారు .

పై సిద్ధాంతము నాకు వ్యతిరేకంగా ఇంకా బ్రతికి వుండే వారు ఎందుకు బ్రతికి వుంటారు అంటే " పుట్టింటిని వదిలి వచ్చి మరో ఇల్లు ఏర్పరిచి అందులోకి పిల్లల ను ఇవ్వటంలో ఆమె చూపిన తెగువను , ఆమె ప్రేమను , మనము కోపముతో కంచము విసిరికొట్టినపుడు ఆమె చూపిన క్షమను , కుటుంబము కోసం ఆమె చేసిన త్యాగాలను , సహనాలను , అనారోగ్య సమయాలలో ఆమె చేసిన సేవను , ఆమెకే జబ్బు చేసినపుడు ఆమె ఆ కష్టాన్ని ఆమె ఏ దిగమింగుకున్న ధైర్యాన్ని- దైన్యాన్ని - గుర్తు చేసుకుని ఆమె స్మృతికి ఎనెన్నో నివాళులు ఇవ్వటానికి అని భార్య చనిపోయి సంవత్సరం దాటినాక కూడా భర్తలు ఇంకా చావకుండా బ్రతికి వుంటారు .

ఇంతే కాక , మనకేమీ తోచిక " వీడింకా చావలేదా " అని మనమో వాళ్ళో , అనుకునే వారు ఎందరో వుంటారు . వారికి ఎవరి పట్లనో కృతజ్ఞతనో, లేదా ప్రేమనో ప్రకటించవలిసిన కర్తవ్యాలు ఇంకా ఉండి ఉంటాయి . అందుకే వారు చావలేదు . ఈ ఇంకా చావని వారు మన క్షమా భిక్షకు అర్హులు . మరైతే అంటే వారు ఆ పని చేసే దాకా చావరా ? అంటే ఎవరి పట్లా కృతజ్ఞత వెలిబుచ్చ కుండా ఉంటే ఆదేదో లాభ సాటిగా ఉండేటట్లు వున్నదే ? అట్లా చేసి ఇంకొంచెం ఎక్కువుకాలం జీవించ వచ్చు నెమో కదా అని కొందరు బుడం కాయులకు తోచును కావచ్చు .
కానీ మీ నుండి కృతజ్ఞత , ప్రేమ , సానుభూతి, సున్నిపిండి వంటి వాటిని ఆశించే వారు మీకన్నా ముందే మరణించే దానికి ఎవరి అడ్డూ లేదుకదా ? వారు తాము ఆశించినది మీనుండి పొందాలన్న దురాశతో దయ్యాలై జన్మిస్తారు . మనలో కృతజ్ఞత అనేదే లేక పోవటమే మన ఎదుటి వారు దయ్యాలై పుట్టుకకు కారణము అని కనుగొన్నారు . వాడు నాకు కృతజ్ఞత గా లేడే -- నాకుకృతజ్ఞతలు బకాయి ఉన్నాడే అని అనే దుగ్ధ కొద్దీ కూడా వారు దయ్యాలై పుట్టుతారని శకుని ముని గారి అశుభ వచన ప్రవచనంలో రాసి వుంది .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి సొంత కథ



Myself varanasi umaa sree ramakrishna at my new house on the deepavali
Festival day 2025

10. గొల్ల నాయకన్ **24-10-25**

"ఈ సన్న జాజి పందిరి - క్రింద మన ప్రేమ ఎట్లున్నదే ? సుమలతా అని మూర్తి మురిపంగా అడిగాడు . ఆమె ప్రౌఢ . పేరు సుబ్బులు అని యో మరేదో వుండాలే . మూర్తియే ఆమెను తన ముద్దు కొద్దీ సుమలతలను చేసాడు .

"ఎంతో ఎప్పటి లాగానే వున్నదీ .. గొల్ల నాయకా " అన్నది సుమలత . మూర్తి యొక్క పూర్తి పేరు కృష్ణ మూర్తి అని . సుమలత తన పేరును "కిత్త మూత్రి గారూ" అని భ్రష్టు పట్టించి పలుకుతున్నదనీ - ఆ అనుడులో ఏమీ ముద్దు మురిపెము కానరావటము లేదు అని -- కృష్ణ మూర్తి ఏ తన పేరును "గొల్ల నాయక" చేసుకున్నాడు .అట్లా అన్నా కానీ అది శ్రీ కృష్ణుని పేరు కిందకే అంటే తన పేరుకిందనే దఖలు పడుతుందని .

ఇంతలో పక్కింటి పిట్టా గోడ మీదగా ఓ వాయిస్ ఓవర్ విని పించింది . ఆ ఖంతము ఇంతకు మునుపే కృష్ణ మూర్తి ఇంట్లో అంట్లు తోమి బట్టలు ఆరవేసి వెళ్లిన ఆది లక్ష్మి ది . "పొద్దునా నన్ను ఇంట్లోకి గుంజుకెళ్ళావు . ఇప్పుడు దీన్ని పట్టుకున్నావు . అమ్మగారు కని పెంచిన సన్నజాజి పందిరిని ఎంతమందికి పంచి పందేరం చేస్తావు ? . పుట్టింటికెళ్లిన అమ్మగార్ని రానివ్వు . నీ గొల్ల నాయకత్వం ఏమిటో తెలుస్తాను " అని గోడ వెనుక వున్నా అరిటి ఆకుల చాటుకు మాయం అయ్యింది.

" ఈ ముండ ఛామన ఛాయా అనుకున్నాను కానీ కాదు . ఛాయాదేవి " అని మూర్తి అనుకున్నాడు .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి యొక్క సొంత కధ

ఈ కథ చదివి ఇట్లా తీర్మానించారు " ఆనాటి పనిమనుషులు ఇప్పటి పనిమనుషులంతా ఖటినం కాకపోవటం వల్ల - పైగా ఎంతో సరసులూ అవ్వటం వల్లనే అలనాటి శ్రీ శ్రీకృష్ణుల వారు తన గొల్ల కలాపాన్ని అలా అలా చాలా చాలా రసరమ్యంగా కొన సాగించాడు" అని.

9.అమ్మా హోటెలు అమ్మా **22-10-25**

"బావా నువ్వు ఆ పొన్నపల్లి వెళ్లే రోడ్డు మూల మీద వున్నా "అమ్మా హోటెలు" కు వెళ్లి నీకు కావాల్సిన టిఫిన్ చేసారా . . ఇవాళ మీచెల్లి పుట్టింటింటి మీద అలిగే డే ని పాటిస్తున్నది . ఇహ నీకు ఎప్పటికి భోజనం పెడుతుందో ఏమో ? ఎంత కావాలంటే అంత తిను. రెండు పూటలకూ సరి పడా తిను. తిని నా పేరున ఖాతా రాయించు " అని మా బామ్మర్ది అన్నాడు .

నిన్నటికి నిన్న మా చెల్లెలు పుట్టింటికి పూజలు చేసింది .ఆడవాళ్ళూ "పుట్టింటి మీద అలిగే డే" ఒకటి డిక్లరే అవటం వలన ఇట్లా పరిస్థితి వచ్చింది . చెల్లి కాఫీ ఇచ్చి వెళ్లి మళ్ళా కనిపియ్యలా . ఆమె డే పాటిస్తున్నదనే నమ్మాల్సి వచ్చింది .

నేన్ను అమ్మా హోటలు కు వెళ్ళాను . అమ్మ హోటల్ అనే పేరుగల హోటల్ దాదాపు ప్రతి వూరిలోనూ ఉంటుంది. అక్కడ అమ్మ చేసినట్లు టిఫిన్ వేసి పెడతారు , నాన్న బిల్లు వేసినట్లు బిల్లు వేస్తారు అని నా వూహ .

మొత్తము ఆరు టేబుల్స్ వున్నవి .అమ్మా హోటల్ అమ్మ నా టేబుల్ దగ్గరికి వచ్చి " ఏమి కావలి నాయనా ? ఇడ్లీ వుంది. రెండు ఇడ్లీకి చెక్కర పొంగలి ఫ్రీ . పెసరట్టుకు పూరీలు ఫ్రీ . మూడు   మినప గార్లకు రెండు పెరుగు ఆవడలు ఫ్రీ. రేట్లు ఎక్కువ అనుకోకు . పండుగ కదా దండుగ వచ్చినా సరే నాని ఆఫర్లు నడిపిస్తున్నాము . అన్నిటికి బోర్డుమీద రేట్లే .. అంటే ఏ ఐటెం అయినా ప్లేట్ నలభై నే "అన్నది .

"అన్నీ ఒక్కో ప్లేట్ చెప్పున " అన్నాను .

" మీరు సుబ్రహ్మణ్యం గారి బామ్మర్ది కదా ? అయన నన్ను మిమ్మల్ని చూసుకొని ఖాతాలో రాసుకోమన్నాడు " అని ఆమె నన్ను నా ఆర్డర్ ని కన్ఫర్మ్ చేసుకొని వెళ్ళింది .
అన్నీ వచ్చాయి . బండరాముడే తిండి రాముడు అన్న సినిమాలో చూపెట్టినట్లు నేను టిఫిన్ల మీదకు లాగించాను . వాటి భారీ తనానికి ఐదు నిమిషాలలో నా జోరు తగ్గింది .

అమ్మా హోటల్ అమ్మ ఎప్పుడు నా వెనక్కు వచ్చిందో నాకు తెలీదు . అమీ " తినరా వెధవా తిను .ఏమిటా నంజటం ? . అని నన్ను మా అమ్మ కోప్పడినట్లే కోప్పడి " తింటావా తినవా ?" అంటూ
తన చేతిలో వున్నా అట్లకాడతో నా మోచేతి మీద సర్రున ఓ వాత పెట్టింది . మీ అమ్మ కూడా మీరు సరిగ్గా టిఫిన్ తినక పోతే ఇట్లే చేసి ఉండవచ్చు . నేను ఆర్డర్ చేసిన టిఫిన్లు వాటి ఫ్రీ లతో కలిసి తినటం పూర్తి చేసే సరికి నేను అదనంగా ఇంకో నాలుగు వాతలు తిన్నాను .

ఎట్లోచ్చి ఆమె నాకు వాతలు పెట్టాలనే డిసైడ్ అయి వుంది కాబట్టి - నేను కాస్త ఏమరపాటుగా ఉన్నప్పుడల్లా - ఆమె వాటం చూసి వాతలు ఎట్టేసిందండి . అమ్మని ఏమంటాం ? ఆమె కష్టపడి చేసిన టిఫిన్ తినక పోవటం మన త్రప్పే కదా ?

మా బావమరిది బిల్లులు కట్టటం అలెజాం చేస్తున్నాడని, డబ్బులు బిగేస్తున్నాడు కాబట్టీ ను వాడిసేమీ అనేలేక వాత్సల్యా రూపేణా నాకు వాతలు పెట్టిందా ? వాడూ ఈ అమ్మా హోటల్ అమ్మా కలిసి నా మీద ఏదన్నా దీపావళి జోకు అల్లారునా ? అని అనుమానం వచ్చింది. నాకు వాత పడ్డప్పుడల్లా అందరూ నవ్వటాన్ని బట్టి నా మీద జోకు కాల్చారు అనే అనుకుందాను. నా చెల్లికి చెప్పి వాడి చెమ్కీ తీయించేస్తాను . ఏమనుకున్నాడో ఏమిటోనూ....
వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కథ

8.రొండు తాళాలు పడ్డ దేశాలు **19-10-25**

ఇంతకు మునుపు " తాళం పడ్డ దేశాలు" అని రాసాను . అపుడు ఓ మిత్రుడు "రొండు తాళాలు పడ్డ దేశం" గురించి రాయండి అని అడిగారు . తాళం పడ్డ దేశము అంటే దానికి ఎటువైపు చూసినా సముద్రతీరం ఉండదని - వారు సముద్రంలోకి వెళ్ళటానికి పక్క దేశాల అనుమతి అవసరమవుతుంది అని చెప్పి - వారి దేశపు యొక్క నదులు సముద్రములో కలిసే విధానాల లో వుండే విచిత్రాల గురించి చేప్పాను. ఇప్పుడు రొండు తాళాలు పడ్డ దేశాలగురించి ఏమిటంటే -
ఏ దేశమైతే సముద్రపు మొఖం చూడాలంటె - తన తరువాత వుండే రొండు దేశాలను కేవలం నేలద్వారా మాత్రమే దాటాల్సి రావాల్సి న దరిద్రం కలిగివుంటుందో ఆ దేశాన్ని రొండు తాళాలు పడిన దేశంగా గుర్తిస్తారు .ఈ ప్రపంచం లో Liechtenstein లిచేనిస్థాన్ మరియు ఉజ్బెకిస్తాన్ అనే రొండు దేశాలు మాత్రమే డబల్ లాక్డ్ కంట్రీస్ . వీటి లోని నదుల ప్రవాహాన్ని గురించి కాక - ఈ దేశపు ప్రజలు తాము డబల్ లాక్డ్ గా వున్నందుకు గానూ అనుభవించే కష్టాలను గురించి ప్రస్తావిస్తాను .

మొదటిగా ఈ దేశపు ప్రజలు విమానాల ద్వారా ప్రయాణిస్తూ నేలను ఇతర దేశాలను దాటలేరా ? అన్న ప్రశ్న వస్తుంది . ఒక దేశపు విమానము మరొక దేశపు భూభాగం మీదగా ఇంకో దేశానికి పోతున్నప్పుడు ,వారిభూమిపై ఉపరి తలాన్ని వాడుకుతున్నందుకు గానూ పెద్ద మొత్తంలో డబ్బు చెల్లించాల్సి వస్తుంది . అందువల్ల రొండు తాళాలు పడ్డ దేశపు విమాన ప్రయాణపు చార్జీలు - సరుకు రవాణా చార్జీలు అందరికంటే డబల్ ఉంటాయి .
ఇప్పుడు కొన్ని అదనపు విషయాలు లేసుకుందాము -- ఒక దేశపు విమానాలువేరొక దేశపు నేల మీదగా వెడుతున్నపుడు Overflight fees: అనేచార్జీలు, మరియు Air traffic control services: చార్జెస్ అనేవి వడ్డిస్తారు . ఇక సముద్రము మీద ఏదేశపు విమానము ప్రయాణించినా దానికి ఏమీ చార్జెస్ వుండవు . కానీ సముద్రము దాటించటానికి ground-based oceanic air traffic control అనేవి ఉంటాయి . దానికి కొద్దీ ఫీజు చెల్లిస్తే చాలు .సముద్రము దాటించుతారు . ఈ ఫీజును పైలెట్ల నుండి వసూలు చేస్తారు . ఈ సౌకర్యం దొరకని సముద్రము పైన పైలెట్లు తమ సొంత తెలివితో ప్రయాణిస్తారు. అట్లాగే ఈ సౌకర్యం వున్నా చోట ఆ సౌకర్యాన్ని వాడుకోకోకుండా కూడా , పైలెట్లు తమ సొంత తెలివితో

సముద్రాలను దాటి ప్రయాణించవచ్చు. ఒకదేశము యొక్క విమానము ఎన్ని దేశాల భూ భాగాలు దాటుతున్నది - వివిధ దేశాలను తప్పించుకోవటానికి కోవటానికి అని ఆ విమానము ఎంత దూరము పాటు సముద్రము పై ఎగురుతున్నది అనే విషయము ఆధారపడి - ఒకే దూరానికి వేరు వేరు టికెట్ ధరలు నినాయం అవుతూ ఉంటాయి .కొన్ని విమానపు టిక్కెట్టు యొక్క ధరలు ఎక్కువగా వుండే కారణాలలో ఇది కూడా ఒకటి . విమానాలను సాధ్యమైనంత సేపు సముద్రపు పైనుండిగా పొనిస్తూనూ - ఆ సముద్రము దాటే భాద్యతను పూర్తిగా పైలట్ల పై నేనే ఉంచి , విమాన చార్జీలను తక్కువ వసూలు చేయటం కూడా వున్నది . ఎదో ఒకటి ఏమిటో తెలుసుకున్నాము అనుకుంటాను .

విమానాలు గాలిలో ఎగురుతూ వాతావరణాన్ని కలుషితం చేస్తుంటాయి కదా ? అందువల్ల కొన్ని దేశాలు తమ దేశం మీద ఎగిరే విమానాల నుండి గ్రీన్ టాక్స్ వసూలు చేస్తాయి. దాని కూడా విమానం టికెట్ లో కలుపుతారు.

మీ విమానం మా దేశం మీదగా ఎగిరినందున - మా దేశానికీ వచ్చే గాలి ప్రవాహం దెబ్బతిన్నది - అని వాదించే దేశాలు కూడా ఉంటాయి . పొరుగు దేశంతో ఎదో తగాదా తలెత్తినపుడు ఈ పాయింట్ మీదకూడా చేర్చించుకుంటారు .

ఇంకో అనవసర విషయం -- భూగోళము బంతి లా కాదు బత్తాయి పండు లాగా వున్నది అని కూడా అనవచ్చు అని ఒక టీచర్ చెప్పిన మాటలు విన్న ఓ విద్యార్థి , భూమిని బత్తాయి పండు తొనలలాగా విభజించి ప్రతి తొన లోనూ ఎన్ని కొండలు , ఎంత నీరు ఎంత భూమి

ఉన్నదో లెక్క కట్టాడు . ఈ సమాచారాన్ని అమెరికా మిలటరీ వారు కోట్ల డాలర్లు ఇచ్చి కొనుక్కున్నారు . మనకు చెప్పే వాడు లేడు , చెప్పేవాడికి అలా చెప్పే స్వాతంత్రము లెదు. నాలెడ్జి కోసమని చదివే ఓపిక లెదు . చివరికి బత్తాయి పండుమీద జోకులేసుకుంటూ ప్రోగ్రెస్ అవుతున్నాము .

రచన సేకరణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి .

7 .ఓరోరి పిచ్చి పీనుగాస్ 19-10-25

సాక్షి ఘుంగాల శాస్త్రి ఎంతో ఓల్డ్ మ్యాన్ అయినాడు .ముసలోడే కానీ మహానుభావుడు అని బ్రహ్మానందంతో అనవచ్చు . అయన తన ఈ ముసలి తననములో ఇంత ఘూటుగానూ మాట్లాడతాడని మనము కలకనవచ్చు .

నేను వెళ్లే టప్పటికి అయన ఇట్లా ఉపన్యసిస్తూ వుండే ."దేముడు నాతో మాట్లాడినాడు . అయన "నేను నేషనల్ కాదు ఇంటర్నేషనల్ కాదు , యూనివర్సల్ పవర్ " అన్నాడు . అని ఒరే పిచ్చి పీనుగుల్లారా. దేముడు ముందు ముందు చూపు కలవాడు . గాలిలో బ్యాక్టీరియాలు

, వైరస్లు సృష్టి చేసింది నేనే . చైనా వాడెవడో కోవిద్ అనే వైరస్ ని కని పెట్టాడే అనుకో . అవి మనిషిని ఎన్ని ఇబ్బందులు పెట్టుతావేమో ? అని ఆలోచన నేను చేయకండా ఉన్నానా ? ఇలాంటి లక్షా కోటి ఆలోచనలు చేసే నేను దేముడిని అయ్యాను . నీలో దూరిన వైరస్ లను బయటికి పోగొట్టటానికి నీకు "తుమ్ము" లు ఇచ్చింది కూడా నేనే . మీరు తొమ్మినపుడు నోటి లోనుండి వచ్చే గాలి రెండువందల కిలోమీటర్ల వేగంతో బయటికి వస్తుంది . ఆ వేగం ఊపుకి మీలోని వైరస్లు పోయి బయటకి పడతాయి . బయటికి పడ్డ వైరసులు మరి బ్రతికి బట్ట కట్ట కుండా - దాన్ని చంపి దాని చెవులు మూయాలని , దాని చుట్టూ ఓ ఉమ్మి కవచం ఉంచి బంధించాను . ఇదంతా కూడా నీవల్ల నావల్ల సృష్టి ఐన వైరస్ నుండి నువ్వు చచ్చి చావకుండా ఉండాలనే చేసాను .

"మరోరీ పిచ్చిపీనుగా నువ్వేమి చేసావు ? వైరస్లు బయటికి పోకుండా ముక్కుకు మాస్కు కట్టుకున్నావు . నేను వైరసును వెలికక్కిస్తుంటే నీవు పంతం పట్టి పట్టి వెనక్కి మింగావు . ఎదుట వాడిని కాపాడుతున్నానని భ్రమించి నిన్ను నువ్వే బలి ఇచ్చుకున్నావు . నిన్ను నువ్వే బలి ఇచ్చుకుంటున్నావని - నువ్వు బలి చక్రవర్తివి అవుతున్నావని గ్రహించిన వాడెవడో నీకు ఫ్రీ వాక్సిన్ ఆఫర్ చేసి తానే దేమునిగా మారచూసాడు. నా ఆజ్ఞ చొప్పున బయటికి పోవాల్సిన వైరసుకు చెక్పోస్ట్ కట్టి దాన్ని దిగమింగి చచ్చిన వారెందరున్నారో లెక్క కట్టిన వారెవరురా ? మీరు చావొచ్చినపుడు చస్తే , దాన్ని నేను సృష్టించిన వైరసు ల నెత్తినా అనగా నా నెత్తినా , నా దయ వల్ల మీరు బ్రతికినపుడు అది మీ అకౌంట్ లో వేశారు గదరా ? తెలిసియో తెలియక యో ముక్కుకు గడ్డ కట్టుడుః ను వ్యతిరేకించి వారిని అణిచి తొక్కి పెట్టి మీరు కుళ్ళి కుళ్ళి చచ్చారు కదరా ? "

ఇట్లా గా ఘూంజాల శాస్త్రి ఇంకా ఇంకా చెలరేగి పోతూ వున్నాడు . మనం సాంప్రదాయ వాదులం ఇలాంటి వి వినకూడదు కదా అని నేను బయటికి దొబ్బు కొచ్చాను .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ వింత సొంత కథ

{కోవిద్ సందర్భంగా నేను సాంప్రదాయ పద్ధతి లో మాస్కు పెట్టుకోలేదని - నా సహోద్యోగి ఒకడు - నేను ముక్కకు గోచీ లేకుండా వున్నపుడు నా ఫోటో తీసి - ఆ ఫోటో తో సహా నా పై అధికారులకు - కంప్లైంట్ ఇచ్చాడు . అప్పుడు అతడు ఆఫీస్ కోసం పుట్టిన మహానుభావుని అవతారము ఎత్తాడు . కోవిద్ చివరలో అతనే చచ్చాడు . నేను వున్నాను . వాడి మీద కచ్చి కొద్దీ రాసాను .అంతే .

6. ఎంతో ముందు చూపు 17-10-25

నేను మా అక్కాయి వాళ్ళ ఇంటిలో స్పెషల్ గెస్ట్ హోదాలో కూచొని వున్నాను . మా అప్ప కిచెన్ రూమ్ తనకు కనపడేట్లు కూచుని ఉండేది కాస్తా ఆ సీటును నాకోసం ఖాళీ చేసి - తాను సోఫాలోకి పోయి కోడలి పక్కన కూచుంది . ఆడవారు తమ సీటును ఖాళీ చేసి ఇంకొరికి ఆఫర్ చేస్తే నూ , అత్తపోయి కోడలి పక్క కూచుంటేనూ, కోడలు ఆదరంతో అత్తను పక్కన కూచోనిచినపుడు మీకు స్పెషల్ గెస్ట్ హోదా దక్కినట్లు మీరు గ్రహించి - అల్పంగానో స్వల్పంగానో గర్వించి సంతోషించాలి .
" అమ్మాయి సుధా .. వీడు వచ్చిన హడావుడిలో -- స్టవ్ వెలిగించానో లేదో గుర్తుకు రావటం లేదు . కాస్త చూడమ్మా " అన్నది మా అప్ప తన కోడలితో . నేను చూస్తే స్టవ్ వెలిగించి వుండే కనిపించింది ." సరే నన్నడగని ప్రశ్నకు నేనెందుకు సమాదానము చెప్పాలి? అన్న ఆలోచనతో నూ , అడా వారి మనో భావము ఏమిటో కని పెట్టటం జరగాలి అంటే మనము నోరు తెరుచుకొని చూస్తూ కూచుని వండాలి అన్న తెలివితోనూ తోనూ నేను - చూసి కూడా చెప్పని చమత్కారిగా మారినాను .

ఆ అమ్మాయి సుధా సోఫానుండి లేవకుండా కాస్త కొంగ మెడ చేసి చూసినా లేదా లేచి లేవనట్లు లేచి అటు చూసినా కూడా స్టవ్ వెలిగించే ఉన్నట్లు కనపడుతుంది . కానీ ఆపిల్ల పూరాగా లేచి కిచెన్ రూమ్ లోకి వెళ్లి చూసి వచ్చి " స్టవ్ వెలుగుతూనే వుంది అత్తయ్యా గారు " అన్నది .అని " పప్పు ఉడకటానికి ఇంకా ఓ పావు గంట పట్టవచ్చు .ఈ లోగా నేను టమోటాలు కొత్తిమీరీ కోస్తాను . ఆవకాయకు తిరగమోత వేస్తాను " అంటూ ఫ్రిజ్ వైపు వెళ్ళింది .
ఆమె అటు తిరగ్గానే "నీకు మా కోడలు పెట్టిన రూఫ్ గార్డెన్ కూరలుచూపిస్తాను రారా " అని మా అక్క నన్ను మెట్లు ఎక్కించి ఏకాంతం లోకి తీసుకు పోయి " చూసినావు రా దాని వరుస " అన్నది .
ఆవకాయకు తిరగమాత పెట్టుడు గుటించీను , దాని మీద తానేమి చేయలేక పోవటం మీదను మా అక్క గుస్సా లో వుంది .
అయినా నేను అదేమీ లెక్క చేయక " అక్కా మీ అత్తలను అనాలి. ఆ అమ్మాయి చేసిన తప్పు ఏమున్నది ? స్టవ్ దెగ్గరికి వెళ్లి మంట సరి చేసింది . పప్పు ఉడుకుడును లెక్క కట్టింది . నువ్వు పురమాయింపు చేయకముందే అందులో టమోటాలు వేయటానికి సిద్ధపడింది . చెప్పకుండానే పనికి అల్లుకు పోయింది . కాబట్టి నివ్వు ఆమెను - ఆమె దూరదృష్టను మెచ్చాలే. అది సరే గానీ మీ కోడలికి దూరపు చూపు మందగించి నందున స్టవ్ దాకా పోయి వచ్చిందేమో నాని నాకో అనుమానం వుంది . కళ్ళజోడు వేయించు " అని నేను అన్నాను . మా అక్కా ఇంకా ఎంతో కోపం తెచ్చుకొని "దాని దూరద్రుష్టిని నీవు కాగా మెచ్చాలి . మొన్న దాని బాల్య స్నేహితురాలెవరో చూడొస్తే ఇది ఆమెకు తన చీర లన్నీ చూపిస్తూ " ఇదుగో ఈ కాటన్ చీరె
మా అత్తగారు చనిపోయినపుడు తడిపి కట్టుకోవటానికి హల్కాగా ఉంటుందని కొనుక్కున్నాను . అప్పటికప్పుడు తెమ్మంటే ఎవరు తెస్తారు చెప్పు ? తెచ్చినా మనకు ఇష్టమైన కలరూ డిజైన్

తేరు గదా ? సంసారము అన్నాక మనకు ప్రతి దానిమీదా దూర ద్రుష్టి ఉండాలి అని నా పాలసీ - నువ్వేమంటావు ? అని అడిగింది .ఇప్పుడు మెచ్చుకో దాని దూర దృష్టిని " అని మా అక్కా ఏడుపు ముఖం వేసింది . నేను జారుకుని వచ్చేసాను

వారణాసి ఉమా శ్రీ రామా కృష్ణ అఫ్ అమరావతి సొంత కథ .

5.ఏ ఎకౌంట్ లో వేద్దామంటారూ ? **15-10-25**

నన్ను పోలిన వాడే,
నారాయణ రావు గారని వున్నాడు . సందేహాన్ని సృష్టించటం, దానికి సమాధానము వెతుక్కుంటూ తిరగటం అయన కు ఇష్టమైన కాలక్షేపం .
నన్ను నడి రోడ్డు పైన ఆపి - అటునుండి ఒక టీ స్టాల్ కి తీసుకెళ్లి - నాకు హాఫ్ టీ ఇప్పించి, అయన నన్ను అడిగిన సందేహము మీరూ తెలుసుకో తగ్గదే , లేదా మీరు కూడా ఆన్సర్ చెప్పా వీలున్నదే .

"ఏమండీ నిన్న ఉదయము కాఫీ పెట్టుకొని త్రాగి ఎదో పని మీద ఊరెళ్ళి వచ్చాను . వచ్చి చూద్దును కదా స్టవ్ వెలుగుతూ వున్నది . పాలు కాగుతూ వున్నవి . కొంపదీసి ఉదయం స్టవ్ ఆఫ్ చెయ్యటం మరిచినా నా ఏమిటి అని గుంజాటన పడ్డాను . మరి అయితే పాలు ఎందుకు పొంగి పోలేదు - ఆ పొంగుతో స్టవ్ ఎందుకు ఆరి పోలేదు ? అని ఆలోచించుకోగా -- దివంగతురాలైన నా శ్రీమతి నేను తిరిగి వచ్చే సరికి నాకోసం టీ పెట్టాలనే ప్రయత్నం చేసిందని , నాకు తోచింది . ఈ సంగతిని భార్య భర్తల మధ్య కల అమరమైన ప్రేమ అనే అకౌంట్ లో వేయమంటారా ? ఆత్మలు వున్నవి - అనే అనే అకౌంట్ లో వేయమంటారా ? ఆమె దయ్యమై వచ్చిందేమో కాబట్టికి హనుమాన్ చాలీసా చదువు కోమంటారా ? వద్దులే - ఎంతైనా ఆ వచ్చింది నీ భార్యనే కదా ?అంటారా? వీధి కిటికీకి పక్కనే మా స్టవ్ఉంటది .పక్క ఇంటిలో మా మరదలు ఉంటది . నేను రావచ్చును అనుకున్న సమయానికి ఓ ఐదు నిమిషాల ముందు ఆమె కానీ కిటికీలో కుండా చేయి లోపలి కి జొనిపి స్టవ్ వెలిగించి నన్ను మజాకా పట్టించింది అనుకోమంటారా ? లేక దడిచి చావమంటారా ? ఏ ఎకౌంట్ లో వేద్దామంటారూ ? కాస్త చెప్పి పుణ్యం కట్టుకోండి అన్నాడు .నాలుగైదు అకౌంట్లు, నలభై కోట్లు వున్న వారు ఏ అకౌంట్ ను వాడుకోమంటారు అని ఆడిటర్ ని అడిగినట్లు, అడిగాడు అయన తస్సా దీయా.

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కధ

4.సండే నాడు మాత్రమే తెరుచుకుంటావి ... 12-10-25

అదేదో రీల్ లో ఆమె ఎవరో మాట్లాడుతూ " నా అల్లుని కోసం బంగారు గొలుసు దొరుకున గాకా" అని ప్రార్ధన చేయగానే - పరలోక దేముని వద్ద వుండే బంగారములోనుండి రొండు తులాల గొలుసు రోడ్డు ,మీద పడింది " అని చెప్పింది . ఇంకో ఆమె " నా ఇంటర్నెట్ డేటా అయిపోయి.. ఇప్పుడెట్లాగా ?.. అని నేను ప్రార్ధన చేసుకోగానే పరలోక మహిమ వలన నాకు తెల్లారగట్ల మూడు గంటలకు అన్లిమిటెడ్ డేటా వచ్చింది . దేమునికి వందనాలు " అని చెప్పింది . ఇంకో ఆమె " మా పాపా పుట్టగానే ఆమెకు కడుపులో పేగులు లేవన్నారు డాక్టర్లు . ప్రార్ధన చేసుకోగానే కడుపు నిండా పేగులు వచ్చాయి " అని కూడా చెప్పింది .
పర మతసహనం పెంచుకుందామని - నేను కూడా మీలాగే ఆ వీడియోలు ఒకటికి ఫది సార్లు చూస్తాను . వారు వారి మతం మీద సహనము కోల్పోయి - ఎదో ఒక తిరుగుబాటు ధోరణిలో ఇట్లాంటి రీల్స్ చేస్తున్నారు కానీ అందులో ఎదో నిజముందని వారుకూడా అనుకోరు .

నిన్న పరలోక మహిమ వల్ల నే అనుకుందాము , నిన్న నాకో రీలు ఇట్లా కనపడి అట్లా మాయం ఐంది నేను తప్ప దానినిని వేరొకరు చూచి ఉండరని చెప్పేసి ఆ రీలు లోని విషయము ఏమిటో ఇక్కడ చెపుతున్నాను .
ఆమె చెప్పేది ఏమిటంటే "మేము రోజు అన్నము పప్పు సాంబారు చికెన్ బిర్యానీలు తినేది వుండే . కానీ తిన్న వెంటనే లెట్రిన్ కి పోవాల్సి వచ్చుడు కూడా ఉండేది . అలా రోజుకు ఎన్ని సార్లో ఎన్నిరోజులనుంచో అనేది చెప్పలేము . అవి విరోచనాల బాపతు కావని డాక్టర్లు చేతులెత్తేశాబు. . మేము తిన్నదాని వలన మా పొట్ట బదులు లెట్రిన్ గుంత నిందుతున్నదే ? ఇక మేము బల పడేది ఎన్నడూ? అనుకుని " మమ్ము బల పరుచుము దేవా " అని ప్రార్ధన చెప్పుకున్నాము .అప్పుడు మా జీవితాలలో ఓ విచిత్రం జరిగింది . ప్రార్ధనా మహిమవల్ల మా మల ద్వారము -మా లెట్రిన్ ద్వారము రొండూ కూడా టక్కున మూత పడ్డవి . లెట్రిన్ లోపల ఎవరో కూచుని - లోనుండి తలుపు వెనక్కి లాగి పట్టుకున్నట్లు లెట్రిన్ తలుపు మూసుకు పోయింది . " ఇట్లా అయితే మా ఆరోగ్యాలు ఏమవుతవి ? డాక్టర్లు ఏమంటారో ?' అని , ఆందోళన పడి ప్రేయర్ చేయగా మా ద్వారాలు - మా లెట్రిన్ ద్వారాలు సండే రాగానే వాటంతట అవే తెరుచుకోవటం మండే నాడు మూసుకు పోవటం మొదలు పెట్టాయి . మా సమస్యను పరిష్కరించిన ఆ దేవునికి స్తుతులూ ధన్య వాదాలూ " వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కథ .{నిత్యా జీవితం గురించి వాళ్ళు పండించుకుకుంటున్న ఫన్ కి నేను ఇంకొంచం జత కలిపాను అనుకొని కూల్ . }

3.వేసేద్దాము 08-10-25

శ్రీ కృష్ణుని మేనమామ కంసుడు తన మేనల్లుడి చేతిలో హతమయ్యాడు . దీన్ని బట్టి మేనమామలు మేనల్లుళ్లు శత్రువులు గా అవటం షరా మామూలు వంటిదని మా మూర్తిగారి కి ఒక ఆలోచన వున్నది . అయన కున్న ఒక దుర్వ్యసనమేమిటంటే , .మేనమామ

మేనల్లుళ్లు మధ్య ఏదన్నా తాగాయిదా వస్తే వారి మధ్య తాను దూరి ఇరువురికీ ఎదో ఒక సలహా పారేయటం కూడా తన భాద్యత ఏ అని మా మూర్తి అనుకుంటాడు .
ఇప్పుడు మూర్తి ఎదురుగా ఎవరికో మేనల్లుడు ఐన వాడు కూచొని వున్నాడు . నేను కూడా అక్కడనే కూచొని వున్నాను .
మూర్తి ఇట్లా చెప్పాడు ." మీ మేనమామకు నీకూ ఎదో చెడింది . ఎందుకు చెడింది ? అని నేను అడగను . కానీ నువ్వు పంతం పట్టి అయన ఇంటిలోని ఫంక్షన్ కి డుమ్మా కొట్టొద్దు . గంగా , కృష్ణా కావేరీ గోదావరి నదుల పుట్టిన చోట్లు ఎంతో గొప్పవి . మన తల్లుల పుట్టిండ్లు కూడా అంతే గొప్పవి . మేనమామల ఇంటికి వెళ్ళటం అంటే గంగా కృష్ణ గోదావరీలను గౌరవించించటం కోసం అవి పుట్టిన చోటుకు వెళ్ళటం ఎట్లాగో పూరాగా అట్లాగా . మీ తల్లి ఆ ఇంటిలో పుట్టి కాలప్రవాహంలో మీ ఇంటికి వచ్చి మీ కుటుంబాన్ని పిల్లా పాపలతో సుసంపన్నం చేసింది . ఈ ఆలోచనతో నువ్వు మీ మేనమామ వాళ్ళ ఇంటికి బయలు దేరు - అదీ మీ అమ్మతో సహా "

అప్పుడు నేను " సరే గానొరేయి మూర్తీ - తనతో పాటు తన అక్కాయో , తన చెల్లెలో పుట్టిన ఇంటిని పడగొట్టి లేదా అమ్మేసి తన సోదరికి - పుట్టిల్లు అనేదే లేకుండా చేసే వారుంటారు . మరి వారి సంగతేమిటో చెప్పు. ? మేనల్లుళ్లు వాళ్ళని వేసేయొచ్చా ? తల్లిమీద ప్రేమకొద్దీ నూ ?
అని అడిగాను
" తండ్రి కట్టిన పుట్టిల్లు రూపు మాసి పోవటం భరించలేకనూ - ఆఇంటికి ఇంకా ఎక్కువ ఆయుర్దాయం ఇవ్వాలలనుకుంటూనూ నే కదా - ఆడవారు తమ తండ్రి ఇంటిలో వాటా కోరుతూ కోర్టులో వాజ్యం వేస్తారూ ? . ఆ వేసేయటం చాలు - ఇంకా వేరే వేసేయటం దేనికి ? ఆస్థి కోసం క్రైమ్ చేయటం దేనికి ? కాబట్టి మనం ఎవరినీ వేసేయ పడలేదు . కేసు తెలీదాకా గమ్మునుంటే చాలు ' అన్నాడు మా సాంబ మూర్తి .
" కాదు వేసేయటమే మంచిదని మంది అనుకుంటున్నాబు " అని నేను అన్నాను

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కథ

2. విషయం తెలిసింది **07-10-25**

" సుజాతా ఓ సుజాతా " అని కేకలు వేసాను . స్కూటీ మీద ఎక్కి రోడ్డుకు అడ్డదిడ్డంగా పడి సాగి పోతూవున్న ఆమె , నా పూర్వజన్మల పుణ్యం కొద్దీ ఆగితే ఆగవచ్చును లేకపోతే అంతే అని నేను అనుకుంటూ ఉండగా - ఆ సుజాత అదే అడ్డదిడ్డం గా వెనక్కి వచ్చి " ఏంటి సారూ ?" అన్నది .

" మీ అక్క రాజామణి మాఇంట్లో పనికి వస్తుంది . ఆమెతో కలిసి నీవు ఒక సారి మా ఇంటికి వచ్చావు .మరి నిన్ను గుర్తు పట్టి పిలిచాను . మీ అక్క నాలుగు రోజులుగా మా ఇంట్లో

పనికి రావటం లేదు .ఏమిటో కనుక్కుందామని పిలిచాను . ఇంట్లో చాలా ఇబ్బందిగా వుంది అందుకు పిలిచాను ఏమీ అనుకోకు."

సుజాత ఏమీ తడుముకోకుండా " అవును సారూ - మీరు ఇటు పడుచు వాళ్ళా లాగా మాట్లాడారు -అటు ముసలి వాళ్ళా లాగా కూడా మాట్లాడారుట .. మరి ఇటు ధనవంతుల్లాగా కూడా వుండరుట - అటు పేద వాళ్ళ లాగా కూడా వుండరుట . ఇలాంటివి ఎన్నోట . అన్నింటి కన్నా ముఖ్యం మీరు ఇటు ఆరోగ్యం గా లేరు అటు మంచాన పడి కూడా లేరట . ఇవి చూసి మా అక్క టెంషన్గా ఫీల్ అవుతున్నది . అందుకని రావటం లేదు. మరి రాదు కూడా " అన్నది .

" ఇదేమి విచిత్రం? ఎందుకలాగా ?

" మీరు పడుచువాళ్ళలాగా యాక్షన్ చేసే వాళ్ళైతే - ఎప్పుడో అప్పుడు మా అక్క చేయి పట్టుకొని ఏవన్నా బెనిఫిట్స్ ఇస్తారు అనే ఆశ ఉంటది . మీరు ముసలోళ్లకన్నా అన్యాయం గా ఉంటే ఏమని ఆశపడతాము ? అమ్మగారు ధనవంతురాలిలాగా మాట్లాడుతూ ఉంటే - తన అంతస్తును రుజువు పరుచుకోవటానికి ఎమన్నా మంచి చీరలు , మంచి పచ్చళ్ళు , మంచి మంచి హ్యాండ్ బాగులు ఇస్తుందనే ఆశ ఉంటుంది . మీరు డబ్బున్నోరిలాగాను - అమ్మా గారు రోజుకు రొండు సార్లు పేద పేద గా మాట్లాడుతుంటే మేము దేనికి ఆశ పడేట్లు ? ఇక మీరు అంటే మీరూ నూ అమ్మా గారున్నూ ఇటు ఆరోగ్యంగా వున్నా వారు కానీ అటు మంచాన పడ్డవారు కానీ కాదు కాదా ?

మా అక్క రానప్పుడు మీ పనులు మీరు చేసుకుంటున్నారు . మీ దగ్గర ,ఏదన్నా బెట్టు చేయాలనిపించినపుడుమా అక్క ఏమని బెట్టు చేస్తుంది ? మీచేత ఏమని బ్రతిమాలించుకుంటుంది ? అప్పుడొక వేయి అప్పుడొక వేయి చొప్పున మీ దగ్గర నుండి ఎలా అదనంగా పుచ్చుకుంటుంది ?ఇలాంటిదేమీ లేని బ్రతుకు అదెట్టా బ్రతుకుతుంది? "ఏ ఆశా లేని చోట పని చేయొద్దని మేము అనుకున్నాము " అంటూ సుజాతా మళ్ళా అదే అడ్డదిడ్డంగా రోడ్డుపైకి దూసుకెళ్లింది .

నాకు విషయం తెలిసింది .ఇక మా ఆవిడతో కూచొని చింతనా బైఠక్ వెయటమే మిగిలింది .

రచన వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి

ఈ కథపై వచ్చిన కామెంట్లు

Saraswathy devarakonda
https://www.facebook.com/groups/412771029925082/user/100053172591843/

నిజమే. మీకు గౌరవపట్టా ఇచ్చేయచ్చు కాదు కాదు,రెండు మూడు వీరతాళ్ళు వేయొచ్చు.
మీరు చేసిన రీసెర్చ్ చేసినది వేయి విధాలుగా కరెక్టే.
మా పనిమనిషి అదే అంది.
నెలకొక్క రోజు జీతం ముప్పై రోజుల పని మరి.
ఎలా వేగుతున్నాం రాశారు మరి

తరుణోపాయం చెప్పి పుణ్యం కట్టుకోండి.

1.తాళం పడ్డ దేశము 02-10-25

పెద్ద వ్యాసమే కావచ్చు- కానీ చాల ఇన్ఫర్మేషన్ వుంది- కాబట్టి చదివి చూడండి

ఏ వైపునా సముద్రము అన్నదే లేక అన్ని వైపులా నేలను మాత్రమే కలిగి ఉండే దేశాన్ని . ల్యాండ్ లాక్డ్ కంట్రీ అంటారు.{ తాళం పడ్డ దేశము అంటే ఒక గదిలో వేసి తాళం పెట్ట బడిన మనిషి వంటి దేశము అని ఊహించుకోవచ్చు } land locked కంట్రీ అంటే ఏమిటో ఇంకా వివరంగా చెప్పాలంటే - ఏదైనా స్వతంత్ర ప్రతిపత్తి గలిగిన దేశము - తన అన్ని సరిహద్దులలోనూ - తన లాగే స్వతంత్ర ప్రతిపత్తి గలిగిన దేశాలనే కలిగివుంటుంది . ఈ దేశము నకు సముద్రము ఉండదు. సముద్రానికి పోయే దారి కూడా ఉండదు . ఇలాంటి landlocked కంట్రీ లో కూడా నదులు వుండటము మరియూ అవిపోయి సముద్రములో కలవటమూ అనేది తప్పదు కదా ? అట్లా గైనా నదుల ద్వారా వీరికి సముద్రములోనికి పోయే దారి అయితే ఉంటుంది .అయితే ఈ నదులు వీరి సరిహద్దు దేశాలకుండా పోయి సముద్రములో కలుస్తూ ఉంటాయి కనుక వీరికి స్వేచ్చగా సముద్రానికి పోయే వీలు మాత్రము ఉండదు. ఇట్లాంటి దేశము కూడా landlocked కంట్రీ{ దేశము} ఏ అవుతుంది.

"స్వతంత్ర ప్రతిపత్తి" లేని దేశము ఏదైనా వుంది అంటే దాన్ని పాలించే దేశము కూడా ఎదో ఉంటుంది . ఆ పాలించే వారికి సముద్రము వున్నదీ అంటే అప్పుడు పాలింప బడే వారి దేశానికి కూడా సముద్రము వున్నట్లే . అప్పుడు వీరి దేశము మీద పడ్డ తాళము ఊడి పోయినట్లు .

ప్రపంచము మొత్తములో 44 landlocked దేశాలు వున్నాయి . ఇందు లో Kazakhstan అతి పెద్ద దేశము . ఈ 44 లో ఒకటైన మంగోలియా గురించి ఇందులో చెప్పుకుంటాము .12 నుండి 14 వ శతాబ్దాల మధ్య కాలపు మంగోలియా భారత్ తో సరిహద్దులు కలిగి ఉండేది . అందువలన మంగోలియన్లపై భారతీయులకు ఆసక్తి ఉండేది .
దీని కి ఒక వైపున రష్యా తోనూ మరొక వైపు చైనా సరిహద్దులు ఉంటాయి . ఒకదేశానికి రెండు మాత్రమే సరిహద్దులు వుండటము ఏమిటి అంటే ? రష్యా మన కుడి చేయి - చైనా మన ఎడమ చేయి అనుకుని కుడిచేతి ని ఎడమ చేతిపైబోర్లించితే వచ్చే మధ్య ప్రదేశము మంగోలియా దేశము . .విశాల మైన పచ్చిక మైదానాలు ఈ దేశానికి ప్రత్యేకత . గోబీ డెసర్ట్ దీనిలోనిదే .. పచ్చిక మైదానాలు అంటే నదులు వున్నట్లే కదా ? మరి ఈ నదులు పోయి సముద్రములో కలవవా ? మరి ఆ నదుల ద్వారా సముద్రము లోకి పోలేరా ?అని ఆలోచించినప్పుడు అనేక ఆసక్తి కర విషయాలు తెలుస్తవి .

మంగోలియా లో 5,121 రివర్స్ నదులున్నాయి . 300 వరకూ అతి పెద్ద చెరువులు వున్నాయి . మంగోలియా లోని చాలా నదుల ప్రవాహము ఈ చెరువులోకి వెళ్లి పోతుంది .కొన్ని నదులు గోబీ ఎడారిలోకి వెళ్లి ఇసుకలోకి దూరి మాయం అవుతాయి . అయితే సముద్రము చేరే నదులు కూడా కొన్ని వున్నాయి .

దీనిలో ఒకటి Onon ఒనోన్ నది . ఒనోన్ నది మంగోలియా లో పుట్టి రష్యా వైపు ప్రయాణిస్తుంది . రష్యా లో ప్రయాణిస్తూ Amur అనే నదిలోకి సంగమిస్తుంది .ఈ Amur నది Tatar Strait,తాతారు జల సంధి లేదా Tartary టార్టారి జలసంధి అనే దానిలోకి ప్రవేశిస్తుంది .{జలసంధి అంటే రెండు భూ భాగాల మధ్య సన్నని ఇరుకు దారి ఏర్పడగా - ఆ మార్గము ద్వారా సముద్రపు నీరు రావటము పోవటం చేసే చోటు .ఈ జలసంధికి అమూర్ నదికి వున్నా ప్రవేశమార్గము పొడవు 20 కిలోమీటర్లు } . ఈ జలసంధి పై రష్యా వారిదే పెత్తనము .ఈ జల సంధి లోని దారి పొడవు 20 కిలోమీటర్లు రష్యా వారు ఈ జలసంధిని అత్యంత కట్టు దిట్టాలతో కాపాడుకుంటూ వుంటారు ఈ జలసంధిలోకి వచ్చిన అమూర్ నది నీరు అక్కడనుండి " ది సి అఫ్ జపాన్ " అనే దానిలోకి ది Sea of Okhotsk అనే దాని లోకి వెడుతుంది .the Sea of Okhotsk పూరాగా రష్యా వారిది " ది సి అఫ్ జపాన్ " పై రష్యాకు . జపానుకు , సౌత్ కొరియాకు , నార్త్ కొరియాకు సమాన హక్కులు వున్నాయి .

ఇంకొక నది " Orkhon" నది . ఇది మంగోలియా లో పుట్టి రష్యా సరిహద్దులకు వెళ్లి అక్కడ Selenge అనే నదిలో కలుస్తుంది . ఈ రెండునదులు కలిసిన నీరు బైకాల్ అనే సరస్సు లోకి పోతాయి .ఈ సరస్సు లోని నీరు Angara నది అనే పేరుతో బయటికి ప్రవహిస్తుంది . ఈ అంగర నది వెళ్లి Yenisei అనే నదికి ఉపనదిగా కలుస్తుంది . యెనిశెయ్ నది వెళ్లి Kara Sea,అనే సముద్రం లో కలుస్తుంది . కార సముద్రము అనేది ఏమాత్రము లోతు లేని సముద్రము .నదుల నుండి వచ్చే నీటిని బట్టి ఈ సముద్రపు లోతు మారుతూ ఉంటుంది. ఈ కర సముద్రపు నీరు కొంత కాలము ఉప్పగాను- కొంత కాలం త్రాగటానికి వీలుగానూ ఉంటుంది . ఇప్పుడు ఈ కర సముద్రపు నీరు Arctic సముద్రములోకి వెళ్ళుతుంది . ఈ ఆర్కిటిక్ సముద్రం పై రష్యా వారిది పెత్తనము .

The Kherlen రివర్- మంగోలియా యొక్క మరొక పెద్ద నది. ఇది మంగోలియా పచ్చిక మైదానాల కుండా పారి చైనా వేపు వెళ్లి Hulun లేక్ అనే దానిలో కలుస్తుంది , Hulun లేక్ మంగోలియా భూభాగమే ఇది చైనా వారి పాలనలో వుంది . ఈ Hulun లేక్ లోకి వచ్చిన నీరు బయటికి పోయే మారగము లేక అక్కడితో ఆగిపోయినట్లు ఉంటుంది . ఈ సరస్సు, తాను దాచుకోలేనంత నీరు వచ్చినపుడు పొంగి ప్రవహించి Argun అనే చైనా నదిలో కలుస్తుంది .ఈ Argun నది వెడుతూ వెడుతూ చైనా మరియూ రష్యాల మధ్య సరిహద్దులు ఏర్పరుస్తుంది . చివరికి మళ్ళా వచ్చి రష్యాలోని Shilka నదిలో కలుస్తుంది . ఈ రెండు నదుల నదీ

ప్రవాహము " Amur నది " లోకి పెడతాయి . " Amur నది " ముందు గా tataaru జల సంధిలోకి ఆపై పసిఫిక్ సముద్రం లోకి పోతాయి .
సరస్సులు పొంగగా వచ్చిన నీటితో ఏర్పడిన నదులు వున్నపుడు ఉంటాయి లేనపుడు లేదు .
ఇప్పుడు చూడండి మంగోలియాలో పుట్టిన వాడెవడైనా ఓ పడవ వేసుకొని సముద్రం లోకి పోవాలంటే ఎన్ని తిప్పలో .వాళ్లు లాక్ లో వున్నారు .

రచన సేకరణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామకృష్ణ అఫ్ అమరావతి .

